## ఘనంగా వాసవి మాత జన్మదిన వేడుకలు



భీమ్ గల్, బతుకమ్మ :వాసవి కన్యకపరమేశ్వరీ మాత జన్మదినాన్ని పురస్క రించుకొని భీమ్ గల్ పట్టణంలోని వాసవి మాత ఆలయంలో ఆమ్మ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా నిర్వహించిన వైష్యుల కుల దైవం వాసవి కన్యకప రమేశ్వరీ మాత జన్మదిన వేడుకల్లో భాగంగా గర్భాలయంలో అర్చకులు సుప్రభాత సేవ, అభిషేకం, హారతి, మంత్రపుష్పం ప్రత్యేక పూజలను నిర్వహించి, హోమం నిర్వహించారు. అనంతరం సుహాసినులతో అమ్మ వారికి కుంకుమర్చన కార్యక్రమంను వైభవంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా భక్తులకు ప్రసాధ వితరణ, అన్నధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైశ్య సంఘ సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కరకర ధ్వణాల మధ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కన్యకా పరమేశ్వరి మాత స్త్రీ శక్తి ఔన్నత్యాన్ని చాటారు

### జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి సాయాగౌడ్



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :కన్యకా పరమేశ్వరి మాత దేహ త్యాగం ద్వారా సహనము, శాంతిని ప్రబోధించారని, స్త్రీ శక్తి ఔన్యత్యాన్ని చాటారని జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి సాయాగౌడ్ అన్నారు. వైశాఖ శుక్ల పక్ష దశమిని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఆదివారం వాసవి మాత కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి, వాసవీ మాత కన్యకా పరమేశ్వరి చిత్రపటానికి పూలమాల వేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారికంగా జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతోందని, ప్రతి ఏటా వైశాఖ శుక్ల పక్ష దశమి రోజున అధికారికంగా ఈ ఉత్సవాలు నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించిందని అన్నారు. అన్ని వర్గాల వారి ఉత్సవాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి అధికారి పవన్ కుమార్, వాసవి క్లబ్ ప్రతినిధులు, వైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## బోధన్, బాన్సువాడ సబ్ కలెక్టర్‌ల బదిలీ

అలాగే బాన్సువాడ సబ్ కలెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న కిరణ్మయి ని రంగారెడ్డి జిల్లాకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా బదిలీ చేశారు. పరిపాలనా సమర్ధతను పెంపొందించేందుకు, సేవల పంపిణీని మరింత మెరుగు పరిచేందుకు ఈ బదిలీలు చేపట్టినట్లు అధికార వర్గాలు తెలిపాయి. కొత్త బాధ్యతల్లో ఈ అధికారులు తమ అనుభవంతో సమర్ధవంతంగా పని చేస్తారని ప్రభుత్వం ఆశా భావం వ్యక్తం చేస్తుంది. బోధన్, బాన్సువాడ సబ్ కలెక్టర్ లుగా ఇంత వరకు ఎవరిని నియమించలేదు.

# గుంజిళ్ళు తీయడం శిక్షణగా పరిగణిస్తే సత్ఫలితాలు

## అంతర్జాతీయ గుంజిళ్ళ శిక్షకుడు అందె జీవన్ రావు





నిజామాబాద్ రూరల్, బతుకమ్మ :విద్యాభ్యాసం చేసే పాత రోజుల్లో పాఠశాలలో పనిష్మెంట్ కింద మనల్ని తీయించిన గుంజిళ్ళను శిక్షగా కాకుండా శిక్షణగా పరిగణిస్తే సత్ఫాలితాలు ఉంటాయని అంతర్జాతీయ గుంజిళ్ళ ప్రచారకులు అందె జీవన్ రావు అన్నారు. డిచ్ పల్లి మండల కేంద్రంలోతెలంగాణా విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం యూనిట్ - 2 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి ప్రత్యేక శిబిరంలో ఆయన సూపర్ బ్రెయిన్ యోగా(గుంజిళ్ళు ) అంశంపై వాలంటీర్లకు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో రాష్ట్ర అవార్డు గ్రహీత అందె జీవన్ రావు మాట్లాడుతూ సూపర్ బ్రెయిన్ యోగ" యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ దీనిని మెదడును చురుకుదనం చేసే వ్యాయామంగా అంతర్జాతీయంగా సాధన చేస్తున్నారని, సూపర్ బ్రెయిన్ యోగ అనేది గుంజీళ్ళ మెరుగైన విధానమని అన్నారు. విద్యార్థులచే గుంజీలు తీయించే పద్ధతిని మన దేశంలో శిక్షగా భావించడం వలన, పాఠశాలలలో ఈ పద్ధతి కనుమరుగయ్యిందని, ప్రస్తుత తరుణంలో పాశ్చాత్య దేశాలలో ఇది "సూపర్ బ్రెయిన్ యోగ" అనే ఆధునిక పేరుతో ప్రాచుర్యంలోకి వచ్చిందన్నారు. క్రమ పద్ధతిలో సూపర్ బ్రెయిన్ యోగ చేయడం ద్వారా జ్ఞాపకశక్తి పెరుగుతుందని తాజా పరిశోధనలు తెలియజేస్తున్నాయని, ఆ పరిశోధన వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయన వివరించారు . సూపర్ బ్రెయిన్ యోగా చేయడం వలన జ్ఞాపక శక్తి, ఏకాగ్రత, మెరుగైన శ్రద్ధ, సమస్య పరిష్కారం, అభ్యసనం, గుర్తుంచుకోవడం, సృజనాత్మకత, మానసిక పెరుగుదల, మానసిక సమతుల్యత పెంపొంది, సమస్యలు, ఆందోళనల నుండి ఉపశమనం కలుగుతుందన్నారు. యోగ ప్రాముఖ్యత పెరుగుతున్న తరుణంలో సూపర్ బ్రెయిన్ యోగా వలన విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు. బహుళ ప్రయోజనాలు ఉన్న సూపర్ బ్రెయిన్ యోగాను పాఠశాలలో శిక్షణలో భాగంగానే పరిగణించి అమలు చేయడం ద్వారా విద్యార్థి లోకం సమగ్రాభివృద్ధికి దోహదపడుతోందన్నారు . ఈ కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లచే 14 రౌండ్లు సూపర్ బ్రెయిన్ యోగా చేయించి, తాను జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో సమర్పించిన పరిశోధన ప్రతులను ప్రోగ్రాం ఆఫీసర్ ప్రొఫెసర్ హలీం ఖాన్ నకు ఆందజేసినారు.

## మూన్ ఇండస్ట్రీస్ ని ప్రారంభించిన ఎంపీ అర్వింద్



డిచ్ పల్లి, బతుకమ్మ :డిచ్ పల్లి మండలం నడిపల్లి శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన మూన్ ఇండస్ట్రీస్ ని ఎంపీ అర్వింద్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్ ఇండస్ట్రిస్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి, జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, అర్బన్, రూరల్ నియోజక వర్గాలకు చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## అనారోగ్య భాధితునికి ఆర్థిక సహాయం



వేల్పూర్, బతుకమ్మ :గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో భాధపడుతున్న వేల్పూర్ కు చెందిన మంగలి హరీష్ కు వేల్పూర్ మాల్టా అసోసియేషన్ సభ్యులు తమవంతు ఆర్థిక సహాయన్ని ఆదివారం అందజేశారు. హరీష్ వైద్యం కోసం రూ. 70,500 ల నగదు భాదిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా భాదిత కుటుంబ సభ్యులు వేల్పూర్ మాల్టా అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



వేల్పూర్, బతుకమ్మ :వేల్పూర్ పాఠశాలలో గత నాలుగు దశాబ్దల క్రితం చదువుకొన్న విద్యార్థిని విద్యార్థులు ఆదివారం ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం ను నిర్వహించుకొన్నారు. 1985-86 విద్యా సంవత్సరంలో ఎస్సేస్సీ చదివిన విద్యార్థులు అందురు ఒకే వేదికపై కలిసి అపూర్వంగా ఈ ఆత్మీయ పూర్వ విద్యార్థులు సమ్మేళనంను జరుపుకొన్నారు. ఈ సందర్భంగా వారికీ విద్యా బుద్దులు నేర్పిన ఉపాధ్యాయులను ఈ కార్యక్రమనికి గౌరవ పూర్వకంగా ఆహ్వానించి వారిని పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ తమ ఉద్యోగ, వ్యాపార వ్యవహారాలు, తమ తమ కుటుంబ వ్యవహారాలను గురించి మాట్లాడుకొంటూ, గతంలో వారు చదువుకొన్న రోజుల్లో పాఠశాలలో చేసిన చేష్టాలను గురించి మననం చేసుకొంటూ ఆనందంగారోజంతా గడిపారు. 41సంవత్సరాల తర్వాత కలిసిన వారి అపూర్వ కలయిక, వారి పాత జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు.

## యువతి అదృశ్యం



ఎల్లారెడ్డి, బతుకమ్మ :ఎల్లారెడ్డి మండలం ఎర్రమన్నుకుచ్చ కు చెందిన యువతి అదృశ్యమైనట్టు పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ఎర్రమన్నుకుచ్చ కు చెందిన కల్లెం పాలవ్వ, ఎల్లయ్య దంపతులకు ముగ్గురు ఆడపిల్లలు, ఒక మగ పిల్లవాడు సంతానం. వీరు గత సంవత్సరం నుండి సోమర్పేట్ రోడ్‌లోని డబుల్ బెడ్ రూమ్ నందు నివాసం ఉంటున్నారు. శనివారం సాయంత్రం ఎర్రమన్ను కుచ్చ లో గల తమ కులదైవం లహరి కృష్ణ దేవాలయానికి కుటుంబ సభ్యులు అందరూ కలిసి వెళ్లారు. ఆలయం వద్ద నుండి వారి పెద్ద కుమార్తె కల్లెం పరిమళ (19) బయటకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదన్నారు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాల్లో, బంధువుల వద్ద వెతికినా ఆమె గురించి ఎలాంటి సమాచారం లభించలేదు. ఈ నేపథ్యంలో యువతి తల్లి కల్లెం పాలవ్వ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యువతి ఆచూకీ గురించి సమాచారం ఉన్న వారు ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌కి, లేదా 8712686160 నెంబర్ కి తెలపాలని పోలీసులు కోరారు.ఖ